




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 12, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


## ట్రంప్ యాభై రోజుల పాలన ....

# భయంతో స్టాక్‌మార్కెట్ల పతనం!

- ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారే అవకాశం
- అమెరికా స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది
- నాలుగు లక్షల కోట్ల డాలర్ల మేర సంపద విలువ పడిపోయింది.
- అమెరికా,ఉక్రెయిన్ ప్రతినిధులు మరోసారి సౌదీ అరేబియా నగరం జెడ్డాలో సమావేశం

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్

ట్రంప్ యాభై రోజుల పాలన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారానికి వచ్చి యాభై రోజులు దాటింది. రోజుకొక మాట, ఎప్పుడేం చేస్తాడో తెలియని అనిశ్చితి ప్రపంచాన్నే కాదు, అమెరికాను సైతం ఆవరించింది. ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు 'చెప్పలేను, ఇప్పుడు సంధికాలంలో ఉన్నాం' అన్న ట్రంప్ వ్యాఖ్యతో సోమవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల మేర సంపద విలువ పడిపోయింది. ఈ ప్రభావంతో చైనా, హాంకాగ్ స్టాక్ మార్కెట్లు కూడా మంగవారం నాడు పతనమైనా తిరిగి కోలుకున్నట్లు వార్తలు. గత ఏడాది కాలంగా కొంతమంది మాంద్య భయాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే ట్రంప్ గెలిస్తే నివారిస్తాడని అనేక మంది ఆర్థికవేత్తలు ఆశలు పెట్టుకున్నారు. వర్తమాన పరిణామాలను బట్టి సందేహామే అని పెదవివిరుస్తున్నారు." జోశ్యాలను నేను అసహ్యించుకుంటాను. మనం చాలా పెద్ద కసరత్తు చేస్తున్నాం గనుక సంధికాలం ఉంటుంది. అమెరికాకు సంపదలను తిరిగి తీసుకువస్తున్నాం, అదే పెద్ద విషయం. అది కొంత సమయం తీసుకోవచ్చు గానీ మనకు ఎంతో గొప్పది." అని ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. చైనాపై సుంకాల గురించి మాట మార్చలేదు గానీ మెక్సికో, కెనడాల మీద అమలు జరుపుతానని ఒక మాట, నెల రోజుల వాయిదా అని మరో మాట, అంతలోనే అబ్బే అదేం లేదంటూ చేస్తున్న ప్రకటనలు కొంత గందరగోళానికి దోహదం చేస్తున్నాయి. రానున్న పన్నెండు నెలల కాలంలో మాంద్య అవకాశాలు 15 నుంచి 20శాతానికి పెరిగినట్లు గోల్డ్‌మన్ శాచస్ ప్రకటించింది. ట్రంప్ ప్రకటించిన సుంకాలు అమల్లోకి వస్తే ధరలు,ద్రవ్యోల్బణ పెరుగుదలతో వృద్ధి రేటు దెబ్బతిని మాంద్యంలోకి పోవచ్చని స్టాక్‌మార్కెట్‌లో మదుపుదార్లు భయపడుతున్నారు.

-మిగతా2లో




## సోషల్ మీడియాలో హద్దు దాటితే..

# ఆ రోజు వారికి చివరి రోజు

**ఎపి సిఎం చంద్రబాబు..**
**గత ప్రభుత్వంలో గణనీయంగా పెరిగిన గంజాయి సాగు**

అక్షర విజేత,వెలగపూడి



సోషల్ మీడియాలో విచ్చలవిడితనం పెరిగిపోయిందని, దీంతో ఆడబిడ్డలు తలెత్తుకోలేని పరిస్థితి నెలకొందన్నారు ఎపి సిఎం చంద్రబాబు.. దీనిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఒక సైబర్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. హద్దుదాటి పోస్టింగ్ లు చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం వారిని శిక్షిస్తామని చెప్పారు.. అసెంబ్లీలో నేడు ఆయన మాట్లాడుతూ తాము తీసుకుంటున్న చర్యలతో . ఇకపై ఎవరైనా ఆడబిడ్డలపై అత్యాచారాలు చేసి తప్పించుకోవాలనుకుంటే

-మిగతా2లో

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంకు మార్చి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు రాక


వివరాలు 6లో..

# ప్రాచీన పత్రాలను సంరక్షిస్తాం

- తెలుగుజాతి చరిత్ర పరిరక్షణకు చర్యలు
- మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ ఏర్పాటు చేస్తాం
- మహనీయుల లేఖలన్నీ అర్కీవ్స్‌లో ఉన్నాయి
- స్పెషల్ నీడ్స్ పిల్లలకు ప్రత్యేక బోధనా
- ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేస్తాం
- అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్

అక్షర విజేత,వెలగపూడి

అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావు వంటి మహనీయులు రాసిన లేఖలతో వివిధ ప్రాచీన పత్రాలను సంరక్షిస్తామని, దీని కోసం అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్ర ప్రాచీనపత్ర భాండాగారం నుంచి అధికారిక పత్రాలు, శాసనాలు, రికార్డులు రాష్ట్రానికి రప్పించే అంశంపై శాసనసభలో మంత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశ్నించారు..

-మిగతా2లో




వివరాలు 2లో..

## సింహాద్రి అప్పన్న కల్యాణోత్సవం

# 14న ఆర్జిత సేవలు రద్దు

- పెండ్లి చూపుల ఘట్టంలో విశేషాలు
- సోదరిపై అలకబూనిన స్వామివారు
- కళ్యాణోత్సవానికి తరలివస్తున్న జనం

# మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

అక్షర విజేత,పోర్ట్‌లూయిస్

ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటన కోసం మంగళవారం మారిషస్ చేరుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం భారత ప్రధానికి మారిషస్ అత్యున్నత పురస్కారం ప్రకటించారు.మోడీని గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషియన్‌తో సత్కరించారు. దీంతో మోడీ ఖాతాలో 21 అంతర్జాతీయ అవార్డు చేరినట్లయింది. మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్న తొలి భారతీయుడిగానూ మోడీ రికార్డుకెక్కారు.



# Sri Chaitanya

## ట్యాక్స్ ఎగవేతకు శ్రీ చైతన్య ప్లాన్

- మాదాపూర్ బ్రాంచ్‌లో లెక్కతేలనంతగా నగదు
- విజయవాడ, ఖమ్మం, విశాఖలోనూ అలజడి
- నోట్ల కట్టలు చూసి విస్తుపోతున్న ఐటీ అధికారులు
- అసలు బ్రాంచీలెన్ని, విద్యార్థుల లెక్క ఎంత?
- రెండ్రోజులుగా కొనసాగుతున్న సోదాలు
- డెరెక్టర్ల ఇళ్లు, ఆఫీసుల్లోనూ తనిఖీలు
- వెలుగులోకి వస్తున్న విస్తుపోయే వాస్తవాలు

వివరాలు 2లో..

## బుడమేరు సాయంపై నిలదీసిన బొత్స..దీటుగా స్పందించిన మంత్రి అనిత


వివరాలు 2లో..

# ప్రాచీన పత్రాలను సంరక్షిస్తాం

తెలుగుజాతి చరిత్ర పరిరక్షణకు ఆర్కీవ్స్, ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీకి, డిస్ట్రిక్ట్ గెజిట్స్ అనే మూడు సంస్థలు ఉన్నాయని అయన చెప్పారు. అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావు వంటి మహనీయులు రాసిన లేఖలు ఆర్కీవ్స్ ఉన్నాయని, రాష్ట్ర విభజన తర్వాత ఈ అంశాన్ని షెడ్యూలు 10లో చేర్చారని వెల్లడించారు..

**డిజిటలైజ్ చేసేందుకు చర్యలు..**

ఏపీకి చెందిన జాతి సంపదను కాపాడాకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనిపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో చెప్పాలని బుద్ద ప్రసాద్ కోరారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. లైబ్రరీస్ పై మూడు సార్లు రివ్యూ చేశాం అన్నారు.., ఆర్కీవ్స్ పై వెనుకబడి ఉన్నామని.. ఇది చాలా సీరియస్ గా తీసుకోవాల్సిన అంశం అన్నారు.. 10వ షెడ్యూలులో ఈ సంస్థ ఉందన్నారు.. మొత్తం 15 కేటగిరిల రికార్డులకుగాను 7 కేటగిరిలు ఇచ్చారన్నారు. రెండు కాపీలు ఉన్నవి. ఒకటి మనకు ఇచ్చా, ఒకే ఒక కాపీ ఉన్నవాటిపై చర్చించాల్సి ఉంది. డిజిటలైజ్ చేసి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తాం. బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరాం, అవసరమైతే సీఎస్ఆర్ నిధులు తెచ్చి పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేస్తాం. పెద్దఎత్తున డిజిటలైజేషన్ చేపట్టాల్సి ఉంది. 24,347 చదరవు అడుగుల అద్దె భవనంలో ప్రస్తుతం ఆర్కీవ్స్ విభాగం పనిచేస్తోంది, అక్కడే రికార్డులన్నీ నిర్వహిస్తున్నాం. రాష్ట్రవిభజన తర్వాత మనకు సెంట్రల్ లైబ్రరీ లేనందున అమరావతిలో భూమి కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరాం. అక్కడే ఆర్కీవ్స్ పరిరరక్షణపై దృష్టి పెడతాం. ఆర్కీవ్స్ పై శాసనసభ్యులతో కమిటీ ఏర్పాటుచేస్తాం. టెక్నాలజీ జోడించి, ఆర్కీవ్స్ పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం అన్నారు..

**స్పెషల్ నీడ్స్ పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ..**

రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పరంగా పాఠశాలల ఏర్పాటుకు ముందుకు వెళుతున్నామన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## సింహాద్రి అప్పన్న కల్యాణోత్సవం
# 14న ఆర్జిత సేవలు రద్దు

అక్షర విజేత,సింహాచలం

సింహాచలం వరహాల లక్ష్మీనరసింహ స్వామి వారు పెళ్లి కొడుకు అవుతున్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఈనెల 14వ తేదీన స్వామివారికి పెళ్లి చూపుల ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సహోదరి పైడితల్లి అమ్మవారి కుమార్తెను శ్రీ స్వామి వారు పరిణయం చేసుకోనున్నారు. దీంతో అమ్మవారి కుమార్తెను పెళ్లిచూపులకు గాను ఈ నెల 14వ తేదీన స్వామి వారు సింహగిరి పైనుంచి కొండ దిగువకు రానున్నారు.

**స్వామి వారు అలిగిన వేళ..**

సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా చాలా తతంగం సాగనుంది. ఆయన సహోదరి పైడితల్లి అమ్మవారి కుమార్తెను చేసుకునే క్రమంలో ఆసక్తికర సన్నివేశాలు జరగనున్నాయి. పెళ్లి చూపులకు వచ్చిన స్వామివారిని చూసి అమ్మవారు తన కుమార్తెను ఇచ్చి వివాహం చేసేందుకు నిరాకరించడం పెళ్లిచూపుల ఉత్సవంలో తొలి ఘట్టం. తన సహోదరి కుమార్తెను ఇవ్వడానికి నిరాకరించడంతో ఈ క్రమంలో స్వామివారు అలకబూనుతారు. ఈ విషయం తెలుసుకొని స్వామివారి విశిష్టతను అమ్మవారికి వివరించే ఘట్టాలు కూడా ఉండనున్నాయి. కాగా, అప్పన్న కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

# ట్యాక్స్ ఎగవేతకు శ్రీ చైతన్య ప్లాన్

## వసూళ్లలో చైతన్యం... సాఫ్ట్‌గా కరెన్సీ కలెక్షన్?

అక్షర విజేత, హైదరాబాద్:

దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. విద్యావ్యాపారంలో టైకూన్ శ్రీ చైతన్య కాలేజీలో ఆర్థిక లావాదేవీల్లోని అసలు గుట్టును ఆదాయ పన్ను శాఖ బయటపెట్టేసింది. నోట్ల కట్టల లెక్కలను తీస్తోంది. తెలంగాణ, ఏపీ, ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నైలో సుమారు 30 చోట్ల రెండో రోజూ ఏకకాలంలో తనిఖీలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య కాలేజ్ హెడ్ క్వార్టర్స్‌లో జరిపిన సోదాల్లో ?2 కోట్లకు పైగా లెక్కలేని నగదును గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. దేశవ్యాప్తంగా తమ కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజు తీసుకుని ఆదాయపన్ను ఎగవేసినట్టు ఐటీ అధికారులు చెబుతున్నారు.

**సాఫ్ట్?గా భారీ వసూళ్లు**

విద్యార్థుల నుంచి డబ్బు వసూళ్ల కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తయారు చేసి లావాదేవీలు నిర్వహిస్తూ.. ప్రభుత్వానికి చెల్లించే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్ వేర్ తయారు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. మాదాపూర్‌లోని శ్రీచైతన్య కార్పొరేట్ కాలేజీలో రికార్డులు, డాక్యుమెంట్లు, ఐటీ రిటర్నులు, పన్ను చెల్లింపు రశీదులను పరిశీలించారు. డైరెక్టర్ల కార్యాలయాలనూ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కొన్ని కీలకమైన డాక్యుమెంట్లు, రికార్డులను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఫీజుల విషయంలోనూ ఫిర్యాదుల రావడంతో ఈ కాలేజీలపై ఐటీ శాఖ దృష్టి మళ్లింది. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కళాశాలల యజమాన్యాలు వెల్లడించిన వివరాలు, సోదాల్లో లభించిన వివరాలను బేరీజు వేసుకుంటున్నట్లు సమాచారం.

**డెట్యాక్స్ ఎగ్గొట్టేందుకు యాప్..**

సంస్థల్లో చేరుతున్న విద్యార్థులు, ఆదాయానికి సంబంధించిన సమాచారంపై ఆరా తీస్తున్నారు. పన్ను ఎగవేతకు సంబంధించిన దానిపై అధికారులు దృష్టి సారించారు. తాజాగా యలమంచిలి శ్రీధర్ నివాసంలో తనిఖీలు చేస్తున్నారు. మొదట మాదాపూర్ బ్రాంచ్‌లో సోదాలు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత యలమంచిలి శ్రీధర్ ఇంట్లో కూడా పలు కీలక డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. అటు.. ఖమ్మంలో ఉన్న మరో డైరెక్టర్ నివాసంలో తనీఖీలు చేయడానికి అధికారులు రెడీ అయ్యారు. స్టూడెంట్స్ నుంచి ఫీజులు కట్టించుకొని ప్రభుత్వానికి ట్యాక్సులు కట్టే విషయంలో అవకతవకలు జరిగినట్టు తెలుస్తోంది. ట్యాక్సులు ఎగ్గొట్టడానికి శ్రీ చైతన్య యాజమాన్యం ప్రత్యేకంగా కొన్ని దారులు వెతుక్కున్నట్టు అధికారులు గుర్తించారు. విద్యార్థులతో లావాదేవీలు జరపడానికి సాఫ్ట్‌వేర్, ప్రభుత్వానికి కట్టే టాక్స్ కట్టడానికి మరో సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేసుకున్నారు. రెండు యాప్‌ల ద్వారా స్టూడెంట్స్ నుంచి ఫీజులు వసూలు చేసినట్టు గుర్తించారు. దీంతో ఫీజుల చెల్లింపునకు రెండు యాప్‌లు ఎందుకు అందుబాటులోకి తీసుకొచ్చారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.

**బ్రాంచీలెన్నీ.. వసూలు చేసిందెంత..**

శ్రీచైతన్య విద్యాసంస్థలకు సంబంధించిన మొత్తం ఎన్ని బ్రాంచీలు ఉన్నాయి? ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఎంతమంది స్టూడెంట్స్ ఆన్లైన్ పేమెంట్ చేశారు? ఓన్లీ క్యాష్ ద్వారా కోట్ల రూపాయల ఫీజుల కట్టించుకొని ట్యాక్సులు ఎగ్గొట్టారని అధికారులు తేల్చారు . మాదాపూర్ బ్రాంచిలో 2 కోట్ల రూపాయలకు పైగా క్యాష్ గుర్తించారు. ఇక దీనితోపాటు.. పలు కాలేజీలకు, భవనాలకు అనుమతులు లేవని తేలింది. పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. పలు కీలక డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ మాదాపూర్ బ్రాంచ్‌లో అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇక విజయవాదలోని ప్రధాన కేంద్రంలోని శ్రీ చైతన్య కాలేజీల్లోనూ తనిఖీలు జరుతున్నాయి. దేశవ్యాప్తంగా 30 కేంద్రాల్లో తనిఖీ చేసిన ఐటీ అధికారులు విస్తూపోతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రూ.100కోట్ల క్యాష్ లావాదేవీలు అధికారుల దృష్టికి వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది.

# సోషల్ మీడియాలో హద్దు దాటితే..
# ఆ రోజు వారికి చివరి రోజు

కూటమి ప్రభుత్వంలో వీలుకాదన్నారు. ఆడిబిడ్డలను వేధించే అకతాయలకు పోస్ట్ పెట్టిన రోజే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.

**గత ప్రభుత్వంలో గణనీయంగా పెరిగిన గంజాయి సాగు**

గత ప్రభుత్వంలో వరి పంట విస్తీర్ణం పెరగలేదని, అయిదే గంజాయి సాగు విస్తీర్ణం మాత్రం గణనీయంగా పెరిగిందన్నారు. తాము అధికారంలో వచ్చిన రోజు నుంచి గంజాయి ని అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు చంద్రబాబు . తమ హాయంలో ఎవరూ కూడా ఎట్టి పరిస్థితిల్లోనే రాష్ట్రంలో గంజాయి పండించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. గంజాయిని అంతం చేసే వరకూ ప్రభుత్వం నిరంతం పోరాడుతూనే ఉంటుందన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం చేస్తున్నామన్నారు. గంజాయి పండించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామన్నారు. మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలన్నారు. ముఠాలు, కుమ్ములాటలు ఇక చెల్లవని రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదన్నారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటాం అంటే కుదరదని సీఎం స్పష్టం చేశారు.

# బుడమేరు సాయంపై నిలదీసిన బొత్స
# దీటుగా స్పందించిన మంత్రి అనిత

- జగన్ ఇస్తానన్న కోటి రూపాయల ఎక్కడ
- అంతే జగన్ సర్కారు నిర్లక్ష్యంతోనే వరదలని వెల్లడి

అక్షర విజేత,వెలగపూడి

బుడమేరు బాధితులకు వరద సాయంపై శాసనమండలిలో హోం మంత్రి వంగలపూడి అనిత వైసీపీ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటలు తూటాలు పేలాయి.. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.. ముందుగా మండలిలో విపక్షనేత బొత్స మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన కోటి రూపాయలను మేమే బాధితులకు అందించాం.. నేనే అందుకు బాధ్యత తీసుకున్నానని అన్నారు. కానీ, ప్రభుత్వం సాయం అందించడంలో విఫలమైంది. ప్రభుత్వం పై మాకు నమ్మకం లేదు. అందుకే మేమే స్వయంగా మా పార్టీ తరపున బాధితులకు సాయం అందించామని వెల్లడించారు బొత్స..

**మీ కోటి రూపాయిలు ఎక్కడ**

బొత్స వ్యాఖ్యలకు హోంమంత్రి వంగలపూడి అనిత ఘాటుగా సమాధానం ఇస్తూ అసలు మీ కోటి సాయంపై లెక్కలు చెప్పండంటూ నిలదీశారు.. కోటి ఎవరికిచ్చారు..ఎక్కడ పంచారు అంటూ బోత్సపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వరద బాధితులకు కోటి రూపాయలు ప్రకటించారని ఆ డబ్బులు మా విపత్తుల శాఖకు ఇంత వరకూ అందలేదన్నారు.. వైసీపీకి చెందిన ఓ పత్రిక ఎలాఉందో సభలో వైసీపీ సభ్యులు అలానే ఉన్నారని ఎద్దేవా చేశారు.ఎంతమందికి సాయం అందిందో ఆర్టీఐ యాక్ట్ లో పెడితే తెలుస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు సూచించారు. బుడమేరు వరద దురదృష్టకరం అన్నారు అనిత.. ఆక్రమణల కారణంగా బుడమేరు వరదలు వచ్చాయన్న ఆమె 2005 లో భారీ వరదలు విజ యవాడను ముంచెత్తాయని గుర్తు చేశారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేందుకు 464కోట్లతో గత తమ ప్రభుత్వంలోనే పనులు ప్రారంభించామన్నారు.

**జగన్ సర్కారు నిర్లక్ష్యంతోనే**

ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని అయితే మిగిలిన 20 శాతం పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఆ 20 శాతం పనులు పూర్తి చేయకపోవడం వల్లే మొన్నటి వరదల్లో విజయవాడ మునిగిపోయిందని ఆరోపించారు.. సీఎం 11 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉన్నారు.. మీకు అగ్గిపెట్టెలు.. కొవ్వొత్తులు బాధితులకు అందించాలనే ఆలోచన రావడం సంతోషమనంటూ బొత్సను ఎత్తిపొడిచారు. విజయవాడ వరద బాధితులను అన్నిరకాలుగా ఆదుకున్నామన్నారు. ఇంట్లో వస్తువులకు డబ్బులిచ్చాం. వాహనాలకు డబ్బులిచ్చాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా 56 కోట్లు విడుదల చేశాం. వరద బాధితుల్లో ఎక్కడా అసంతృప్తి లేదన్నారు..ఈ రోజుకీ ఎవరైనా అర్హులైన బాధితులుంటే వారికి సాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అనిత ప్రకటించారు.

# ట్రంప్ యాభై రోజుల పాలన... భయంతో స్టాక్‌మార్కెట్ల పతనం!

ఉక్రెయిన్ సంక్షోభ ముగింపుకోసం అమెరికా,ఉక్రెయిన్ ప్రతినిధులు మరోసారి మంగళవారం సౌదీ అరేబియా నగరం జెడ్డాలో సమావేశం జరిపారు. సంప్రదింపులకు తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు సోమవారం నాడే అక్కడకు చేరుకున్న జెలెన్‌స్కీ ప్రకటించాడు. యుద్ధం ప్రారంభమైన మరుసటి రోజునుంచే తాము శాంతిని కోరుతున్నామని, కొనసాగటానికి రష్యాయే కారణమని సామాజిక మాధ్యమంలో ఆరోపించాడు. ఒకవైపు మిలిటరీ సాయం, గూఢచార సమాచార అందచేత నిలిపివేసి ఉక్రెయిన్ మీద, దారికి రాకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తానని రష్యాను ట్రంప్ బెదిరించాడు. తాము ఇరుపక్షాల పట్ల సమవైఖరితో ఉన్నట్లు కనిపించేందుకు ఒక ఎత్తుగడగా ఇలా చేసినట్లు కొందరు చెబుతున్నారు. పుతిన్ దాడులను మరింతగా పెంచినట్లు కనిపిస్తోంది.తమ కురుస్క ప్రాంతంలో తిష్టవేసిన జెలెనెస్కీ సేనలను అదుపులోకి తెచ్చుకొనేందుకు రష్యా ఏడువైపుల నుంచి చక్రబంధాన్ని బిగిస్తున్నట్లు వార్తలు. దీన్ని బ్రిటన్ మిలిటరీ గూఢచారులు కూడా ధృవీకరించారు. ఉక్రెయిన్ వైపు నుంచి కురుస్క వచ్చే రోడ్లను మూసివేసినట్లు చెబుతుండగా తమకు ఎలాంటి ముప్పులేదని జెలెన్‌స్కీ మిలిటరీ ప్రకటించింది. కొద్ది నెలల క్రితం ఉక్రెయిన్ సేనలు ఈ ప్రాంతంలో పదమూడువేల చదరపు కిలోమీటర్ల మేర రష్యా ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాయి. దాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవటం కంటే రష్యా ఉక్రెయిన్ మీద దాడులు కేంద్రీకరించింది. రష్యాతో జరిపే చర్చల్లో తాను ఆక్రమించుకున్న ప్రాంతాన్ని తురుపుముక్కగా వినియోగించు కోవాలని జెలెన్‌స్కీ చూశాడు. అయితే దాని గురించి పుతిన్ ఎలాంటి ప్రస్తావన తేవటం లేదు. ఫిబ్రవరి నాటికి 800 చదరపు కిలోమీటర్ల మేర స్వాధీనం చేసుకున్నట్లు ఇప్పుడు మిగిలిన ప్రాంత విముక్తికి కేంద్రీకరించినట్లు వార్తలు. రష్యన్ల మాదిరే క్లిష్టమైన నిర్ణయాలు చేసేందుకు జెలెన్‌స్కీ సిద్ధం కావాలని జెడ్డాకు వస్తూ అమెరికా విదేశాంగ మంత్రి మారియో రూబియో విమానంలో విలేకర్లతో చెప్పాడు.

ఏం జరుగుతుందో చూద్దామన్నట్లుగా ఉన్న ఐరోపా యూనియన్ మంగళవారం నాడే పారిస్‌లో భేటీ అయింది. ముప్పై దేశాలు పాల్గొంటాయని చెబుతున్న ఈ సమావేశాల్లో ఉక్రెయిన్ భద్రత గురించి చర్చించనున్నారు. ఒకవేళ శాంతి ఒప్పందం కుదిరితే రష్యా మరోసారి దాడులు జరపకుండా చూడటం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. శనివారం నాడు బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ ప్రపంచ నేతలతో అంతర్జా లంలో మాట్లాడేం దుకు నిర్ణయించారు. కలసి వచ్చే వారితో ఒక కూటమి ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.అమెరికాతో తాము దగ్గర కావటం తమ ప్రయోజనాలకు భంగకరమని బ్రిటన్ భావిస్తున్నదని రష్యన్ విదేశీ గూఢచార సంస్థ ఒకటి పేర్కొన్నది.గూఢచర్య ఆరోపణలతో ఇద్దరు తమ దౌత్యవేత్తలను బహిష్కరిస్తూ రష్యా తప్పుడు ఆరోపణలు చేసిందని బ్రిటన్ ఆరోపించింది. ఇదే తొలిసారి కాదని గతంలో కూడా ఇలాగే చేసిందని పేర్కొన్నది. గతేడాది ఏడుగురు బ్రిటీష్ దౌత్య సిబ్బందిని రష్యా ఇదే ఆరోపణలతో బహిష్కరించింది. తాజా బహిష్కరణకు ముందు లండన్‌లోని రష్యా దౌత్యసిబ్బంది లో ఒకరి నియామకాన్ని రద్దుచేసింది, కార్యాలయ వ్యవహారాలను పరిమితం కావించింది. దీనికి ప్రతిగా రష్యా బ్రిటీష్ దౌత్యవేత్తలను బహి ష్కరించింది.వారు తప్పుడు సమాచారంతో రష్యాలో ప్రవేశించినట్లు తెలిపింది. తొలి రోజుల్లో ఉక్రెయిన్ శాంతి ఒప్పందానికి ముందుకు వచ్చినప్పటికీ బ్రిటన్ అడ్డుపడినట్లు గతంలో వార్తలొచ్చాయి, అప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు సజావుగా లేవు. తాజాగా ఉక్రెయిన్‌కు మద్దతుగా అనేక దేశాలను బ్రిటన్ సమీకరిస్తున్నది. ఉక్రెయిన్‌కు శాంతి పరిరక్షణ పేరుతో మిలిటరీని పంపితే తీవ్ర పర్యవసానాలు ఉంటాయని, ఆస్ట్రేలియాను అక్కడి రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో హెచ్చరించింది. పశ్చిమ దేశాల బూట్ల చప్పుళ్లను చూస్తూ ఊరుకోబోమని పేర్కొన్నది. తమ గడ్డ నుంచి రిమోట్ ద్వారా ప్రయోగించే 45లక్షల డ్రోన్లను తయారు చేయనున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. వాటిలో బాంబులను పెట్టి సరిహద్దులో లేదా రష్యా ఆధీనంలోని ప్రాంతాల మీద దాడులకు వీటిని వినియోగిస్తారు.అనూహ్యమైన రాజకీయ పరిణామాల పూర్వరంగంలో చైనా మధ్యవర్తిత్వంతో ఉప్పు నిప్పుగా ఉన్న సౌదీ అరేబియా, ఇరాన్ రాజీకి వచ్చి సాధారణ సంబంధాలు నెలకొల్పుకుంటున్నాయి. రాజు మహమ్మద్‌బిన్ సల్మాన్ అధికారానికి వచ్చాక అమెరికాకు దూరం జరుగుతూ అంతర్జాతీయ సమావేశాలకు తటస్త వేదికగా తయారవుతున్నారు. అరబ్‌లీగ్ సమావేశాలు అక్కడే జరిగాయి, ఉక్రెయిన్‌పై చర్చలకు సైతం తెరతీశారు. మధ్య ప్రాచ్యంలో తిరుగులేని శక్తిగా కనిపించేందుకు చూస్తున్నారు. అందరూ ఎదురుచూస్తున్న శాంతి కావాలో లేదో ఉక్రెయిన్ తేల్చుకోవాలని సౌదీ చర్చలపై రష్యా స్పందించింది. సముద్ర, వాయుదాడుల నిలిపివేతకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఉక్రెయిన్ ప్రతిపాదించే అవకాశం ఉందని, మరోసారి రష్యా దాడులు జరగకుండా రక్షణ కోసం పట్టుబట్టవచ్చని వార్తలు. గతంలో ఐరోపా యూనియన్ కూడా దీన్నే ప్రతిపాదించింది. వీటిని మాత్రమే సులభంగా పర్యవేక్షించవచ్చని చెబుతున్నారు. ఈ వారంలో అమెరికాతో చర్చలు జరిగే అవకాశం లేదని, ఆవైపు నుంచి ఎలాంటి వర్తమానం రాలేదని రష్యా విదేశాంగశాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ తరపున స్టార్‌లింక్‌కు రుసుము చెల్లిస్తున్న పోలాండ్ దీని మీద స్పందిస్తూ తాము ప్రత్నామ్నాయ కంపెనీ సేవలను ఎంచుకుంటామన్నది. మస్క్‌కు అంత అహంకారం పనికి రాదని పేర్కొన్నది. స్టార్‌లింక్ లేకపోతే ఉక్రెయిన్ ఎప్పుడో ఓడిపోయి ఉండేదని అమెరికా మంత్రి రూబియో వ్యాఖ్యానించాడు. ఈ పరిణామం తరువాత ఫ్రాంకో-బ్రిటీష్ యూటెల్‌సాట్ కంపెనీ వాటాల ధరలు 650శాతం పెరిగాయి.సౌదీలో నాడు జరిగే చర్చలతో వెంటనే తేలేదేమీ ఉండదని వాషింగ్టన్-మాస్కో సంప్రదింపులకు తెరతీస్తాయని, ఈ లోగా రష్యా తాను చేయదలచుకున్నది చేస్తుందని పశ్చిమ దేశాలు భావిస్తున్నాయి.దానికి నిదర్శనంగా గత కొద్ది రోజులుగా పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. ఈ పూర్వరంగంలోనే ట్రంప్ ఒక ప్రకటన చేస్తూ అవసరమైతే రష్యా మీద కొత్త ఆంక్షలు, సుంకాలు విధిస్తామని ప్రకటించాడు. పుతిన్‌తో కంటే జెలెన్‌స్కీతో వ్యవహరించటం ఎంతో క్లిష్టంగా ఉందని కూడా అన్నాడు. ట్రంప్ ప్రకటనను రష్యా ఖాతరు చేయలేదు. తర్వాత దాడులను మరింతగా పెంచింది. సరిహద్దుల నుంచి రష్యా రేపే వెళ్లిపోతుందని తాము అనుకోవటం లేదని, కాల్పుల విరమణ కొన్ని నెలలు, సంవత్సరాలు ఉన్నప్పటికీ తమ తరువాత భద్రత గురించి ఉక్రెయిన్ ఆలోచిస్తున్నది. కొద్ది రోజుల క్రితం సౌదీలో జరిగిన చర్చల్లో తాత్కాలిక కాల్పుల విరమణకు షరతులతో రష్యా సుముఖత చూపింది.

# పోసానికి బెయిలొచ్చింది

అక్షర విజేత,కర్నూల్:

ఆదోని కేసులో ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరైంది. నిన్న (సోమవారం) పోసానిని కస్టడీకి ఇవ్వాలనే పిటిషన్ కొట్టివేసిన జేఎఫ్సీఎం కోర్టు.. ఈ రోజు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆదోని త్రీటౌన్ పీఎస్ లో జనసేన నేత రేణువర్మ ఫిర్యాదుతో 2024 నవంబర్ 14న కేసు నమోదు చేశారు. బిఎన్ఎస్ 353(1), 353(2), 353(సి) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, విజయవాడ నుంచి పేటి వారెంట్ పై అరెస్టు చేశారు.ఈనెల 5వ తేదీ నుంచి కర్నూలు జైలులో ఉన్నారు పోసాని. బెయిల్ పిటిషన్పై సుదీర్ఘ వాదనల తరువాత నిన్న తీర్పు రిజర్వు చేశారు మేజిస్ట్రేట్. అయితే పోసానికి బెయిల్ పిటిషన్ను ప్రభుత్వ న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. పోసానిని మరింత విచారించాల్సి ఉందని, దూషణల వెనుక ఎవరు ఉన్నారో తేలాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నిన్ననే కస్టడీ పిటిషన్ డిస్మిస్ చేసిన మేజిస్ట్రేట్.. ఈ రోజు బెయిల్ మంజూరు చేశారు.దాంతో పోసాని కృష్ణమురళికి ఇప్పటివరకూ మూడు కేసుల్లో బెయిల్ లభించింది. నరసరావుపేటలో నమోదైన కేసులో పోసానికి నిన్న బెయిల్ మంజూరైంది. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నమోదైన కేసులో నరసరావుపేట కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో పోసానికి బెయిల్ మంజూరు చేస్తూ కడప మొబైల్ కోర్టు గత శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులోనే పోసాని ఫిబ్రవరి 26వ తేదీన అరెస్టయ్యారు. అటుపై పల్నాడు జిల్లా నరసరావుపేటలో, కర్నూల్ జిల్లా ఆదోనీ పీఎస్లలో నమోదైన కేసుల్లో పీటీ వారెంట్ కింద ఆయన్ని తరలించారు. ఈ కేసుల్లో ఉపశమనం కోరుతూ ఆయన పిటిషన్లు వేశారు. మరోవైపు హైకోర్టులోనూ ఆయన వేసిన క్వాష్ పిటిషన్ విచారణ దశలో ఉంది. కాగా అరెస్ట్ అయిన మూడు కేసులలోనూ బెయిల్ మంజూరు కావడంతో పోసాని రేపు విడుదయ్యే అవకాశం ఉంది.

## యువత పోరు విజయవంతం చేయండి..




అక్షర విజేత ఉదయగిరి..

విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారు పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12.3.2025 తేదీ నాడు ఈ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టబోయే యువత పోరు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మోసపు మాటలతో అలివి కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు ఉదయగిరి నియోజకవర్గం లో యువత పెద్ద ఎత్తున ధర్నాకు తరలిరావాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సకాలంలో ఫీజులు చెల్లించక విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేసిన చంద్రబాబు సర్కార్ పై ఉదయగిరి యువత పోరాడేందుకు సిద్ధమని తెలియజేశారు. రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు 8 మండల నాయకులు కరపత్రాలను విడుదల చేశారు..

## విద్యార్థులకు నూతన డిజిటల్ క్లాసులకు శ్రీకారం

ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం.



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో

: మర్రిపాడు మండల కేంద్రంలో గల ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన డిజిటల్ క్లాసుల విద్యాబోధనకు శ్రీకారం చుట్టడం జరిగింది. మంగళవారం నాడు డిజిటల్ క్లాసులపై ఎల్ఈడి స్క్రీన్ పై విద్యాబోధన కార్యక్రమం పై విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలోలిడ్ స్మార్ట్ క్లాసెస్ మేనేజర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా రాబోవు నూతన విద్య సంవత్సరం నుండి విద్యార్థులకు ఎల్ఈడి క్లాసుల ద్వారా డిజిటల్ బోధన వారి యొక్క నడవడిక తదితర అంశాలపై తల్లిదండ్రులతో ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఉగాది జిల్లాస్థాయి కవిత పోటీలకు ఆహ్వానం.

అక్షరవిజేత,భీమవరం :

ఉగాది వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయిలో కవితలు, కథా నికలు, సామెతల పోటీలను నిర్వహిస్తున్నామని, ఆసక్తి కలవారు పోస్టల్ లోగాని వాట్సాప్ ద్వారా గానీ పంపించవచ్చునని నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, భారతీయ సంస్కృతి కి సంబంధించి 15 సూక్తులతో కవితలు పంపించవచ్చునని, 96400 88779 కుగాని, సర్ సివి రామన్ స్కూల్లో గానీ ఈనెల 20వ తేదీ లోపు అందించాలని అన్నారు. ఈనెల 30న భీమేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే ఉగాది వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు.



# ఉదయగిరి నియోజకవర్గంలో అందరు సంతోషంగా ఉన్నారు.. ఒక్క పెద్ద మనిషి తప్ప

అక్షర విజేత ఉదయగిరి..

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో ఇటీవల వరుస ఆరోపణలతో ఉక్కిరి బిక్కిరి అయిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నష్ట నివారణ చర్యలు చేపట్టారు. మొన్న మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ప్రెస్ మీట్ తరువాత ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రెస్ మీట్ నేడు స్వయంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రెస్ మీట్ పెట్టి తనపై వచ్చిన ఆరోపణలు కేవలం ఆభూతకల్పనలు అని టిడిపి అధినాయకత్వం తనను మందలించిందని మీడియాలో వచ్చే వార్తలు కేవలం పుకార్లే అని ప్రజలు ఏమాత్రం నమ్మరని, తన లక్ష్యం ఉదయగిరి అభివృద్ధి చేయడమే అని తొమ్మిది నెలల కాలంలో 100 కోట్ల రూపాయల మేర అభివృద్ధి



పనులు ప్రారంభించామని రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు ఉదయగిరి నియోజకవర్గానికి తరలి రానున్నాయని ముందుగా పరిశుభ్రమైన తాగే నీరు లక్ష్యంగా ప్రతి గ్రామానికి ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని అలాగే సిసి రోడ్లు డిగ్రీ కాలేజ్ పునర్నిర్మాణం ప్రభుత్వ హాస్పిటల్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామనీ, తాను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుకున్నానని ఉదయగిరి రూపురేఖలు మార్చాలని రాజకీయాల్లోకి వచ్చానని ఇటీవలీ కాలంలో కొందరు బచ్చా బ్లాక్ మేలర్స్ నాకు తారసబడ్డారని వాళ్ళని ఎలా కట్టడి చేయాలో తనకు తెలుసని ఉదయగిరి నియోజకవర్గం లో ప్రజలు టిడిపి కార్యకర్తలు నాయకులు అందరూ సంతోషంగా ఉన్నారని ఒక పెద్ద మనిషి మాత్రం హ్యాపీగా లేరని ఆ ఒక్కరుతో వచ్చిన తంటాయిదని చెప్పుకొచ్చారు.. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.. ఆ పెద్దమనిషి మాజీ ఎంఎల్ఏ బొల్లినేని రామారావే కదా అని అక్కడి కార్యకర్తలు గుస గుస లాడుకోవడం కొసమెరుపు..

## కంపసముద్రం గ్రామంలో జొన్నలో క్షేత్ర దినోత్సవం






అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు ఆధ్వర్యంలో జొన్న పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించటం జరిగింది. ఈ సంవత్సరం కంపసముద్రం గ్రామంలో వంద ఎకరాలు నంద్యాల తెల్ల జొన్న - 5 ( ఎన్ టీ జె -5) రకం కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారి సహకారంతో రైతులు వేయటం జరిగింది. రైతులు ఈ యొక్క రకం యడల సంతృప్తి చెంది దిగుబడి బాగుందని హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో జొన్న వేసుకునే రైతులు ఈ రకాన్ని వేసుకొని మంచి లాభాలు పొందాలని కృషి విజ్ఞాన కేంద్రం, సమన్వయకర్త డా. జి.



లలిత శివ జ్యోతి తెలిపారు. మినుము, పెసర మరియు శనగ పంటలకు ప్రత్యమ్నయంగా జొన్న పంట తక్కువ ఖర్చుతో మంచి లాభాలు చేకూరుస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. కె. కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. జొన్నలో ముఖ్యంగా నంద్యాల తెల్ల జొన్న-5 మంచి అనువైన రకం అని. ఎకరాకు సుమారు 18-20 క్వింటాళ్ళ దిగుబడినిస్తుందిని.


దాదాపు 95-100 రోజులకు కోతకు వస్తుందని. బెట్టను తట్టుకుంటుందని. గింజ మరియు చొప్ప నాణ్యంగా ఉంటుందని. హైబ్రిడ్ రకం కాదు కనుక ఇదే విత్తనం నిల్వ చేసుకొని మరల వచ్చు సీజన్లలో విత్తుకోవచ్చని మర్రిపాడు మండల వ్యవసాయధికారి సి. రామ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. ఏస్. లోకేష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి. శ్రావణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అప్పుడు అక్రమం ఇప్పుడు సక్రమం ఎలా అయిందబ్బా?

**"గతంలో అక్రమనిర్మాణం అంటూ కూలగొట్టెసారు"**
**"మరలా యదావిధిగా కట్టెసారు"**
**"జివిఎంసి అధికారులు పట్టించుకోలేదు కారణం?"**

అక్షర విజేత. విశాఖ బ్యూరో::

నాడు ఆ నిర్మాణం అక్రమం అటూ జివిఎంసి అధికారులు కూలగొట్టేసారు,నేడు అదె నిర్మాణం యదేచ్చగా కనసాగించి గృహప్రవేసం కూడాచేసెసారు,మరి అనాడు అక్రమనిర్మాణం నేడు సక్రమం నిర్మాణం ఎలా అయిందని స్తానికులు చర్చించుకుంటున్నారు,ఈ ప్రాంత సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అక్రమనిర్మాణం జరిగినా నాకు సంబందం లేదు అన్నట్టు వ్యవహరిస్తున్నాడు, వివరాలు కొరకు పోన్ చేసినా స్పందించడు, సచివాలయంలో కనిపించడు,కాకాని నగర్ లొ డబల్ రొడ్డు లొ గతంలొ పై పోటొలొ కనిపిస్తున్న నిర్మాణాన్ని అక్రమం అంటూ పై ఫ్లోర్ తొలగించారు టౌన్ ప్లానింగ్ అధికారులు,అదె బిల్డింగ్ నేడు మరలా యదావిధిగా నిర్మించినా అధికారులు ఎందుకు పట్టించుకోలేదన్నది అంతుచిక్కని ప్రశ్న,పద్దతి ప్రకారం అక్రమనిర్మాణం అని రూడి అయితె దాన్ని ఒక్క ఇటుక కూడా మిగల్చకుండా తొలగించాల్సింది పోయి పైస్లాబును ఒక్క అడుగు పరిదిలొ చిన్న కన్నం పెట్టి మమా అనిపించి మరల నిర్మాణ దారునికి యథాలాపంగా కట్టుకునె అవకాశం ఈ అధికారులె కల్పిస్తున్నారు,ఈ విధంగా జివిఎంసి ఆదాయానికి గండి కొడుతూ తమజేబులు మాత్రం నింపుకొంటున్నారు,జివిఎంసి నుండి వేలకు వేలు జీతాలు తీసుకుంటూ జివిఎంసి ఆదాయానికి గండి కొట్టే విధంగా ప్రవర్తించడం ఎంతవరకూ సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా పై నిర్మాణం విషయంలో అధికారులు ద్రృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# మహిళల స్వావలంబనే చంద్రబాబు లక్ష్య

**అక్షరవిజేత,భీమవరం:**



మహిళల ఆర్థిక స్వావలంబనే దిశగా ఎన్డీఏ కుటమి ముఖ్య మంత్రి చంద్రబాబు అనేక నిర్ణయాలను తీసుకునే వారి కాళ్ళపై వారు నిలబడేలా ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తున్నారని పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు తెలి పారు.వైఎస్ జగన్ తన తల్లిని చెల్లిని దగా చేసి గెంటివేసి రాష్ట్ర మహిళలను అక్కా చెల్లి అనే అర్హత ఎక్కడ దన్నారు. జగన్ రాష్ట్ర మహిళలకు ఉచితంగా ఇల్లు కట్టిస్తామని ఓటిఎస్ పేరుతో పదివేల నుండి 30 వేల రూపాయల వరకు బలవంతంగా వసూలు చేసి మహిళలకు అన్యాయం చేశారన్నారు.చంద్రబాబు ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి స్వసక్తితో ఆర్థిక ప్రగతికి పునాది వేశారన్నారు.తొలి ఎస్సీ

మహిళా స్పీకర్ గా ప్రతిభా భారతిని నియమించిన ఘనత టిడిపికే దక్కుతుందని ఎన్డీఏ కుటమీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మహిళల భద్రతకు అభ్యున్నతకి అనేక పథకాలు రూపొందించి అమలు చేయటానికి కృషి చేస్తున్నామన్నారు.లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తల లక్ష్యంగా సర్ఫ్ మెప్మా ఎస్ఎంఎస్సి ద్వారా మెప్మాలో 30 వేల మందికి ర్యాపిడో ద్వారా 10 వేల మందికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు.కేంద్ర ప్రయోజిత పథకాలు టూరిజం డిపార్ట్మెంట్లలో లక్ష మంది మహిళలకు ఉపాధి అవకాశాలు లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు.మహిళల భద్రత కోసం శక్తి బృందాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని చేనేత మహిళలకు లక్షలాది రూపాయలను కేటాయించి వారు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలను సులభతరం చేశారన్నారు.పట్టణ పేద మహిళలకు 645 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఇప్పించి వారి ఉత్పత్తుల విక్రయానికి ఫ్లిప్కార్ట్ తో ఒప్పందం కుదిరిందని తెలిపారు.వ్యవసాయ ఉత్పత్తులు సేంద్రియ ఎరువులు సరఫరా చేసేందుకు స్వామినాథన్ ఫౌండేషన్ తో ఒప్పందం కుదుర్చుకుని వ్యవసాయ రంగంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింద న్నారు.గ్రామీణ మహిళల ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి చిన్న తరహా హోటల్ వ్యాపారం గోటోస్ క్రేప్ తో డ్వాక్రా ఒప్పందం కుదుర్చుకొని రాష్ట్రవ్యాప్తంగా 18515 మందికి సర్వీస్ ప్రొవైడర్స్ కు లబ్ధి చేకూరి ప్రతి మహిళకు 15 వేల నుండి 45 వేల రూపాయల వరకు ఆదాయం సమకూరుతుం దన్నారు.ర్యాపిడో ద్వారా మహిళలకు నెలకు 30 వేల రూపాయలు వచ్చేలా 1000 ఎలక్ట్రిక్ వాహనాలు అందించామని మహిళలకు అరకు కాఫీ ఔట్లెట్లు ఏర్పాటు చేశామని 55 వేలమంది అంగన్వాడీ మహిళలకు 48 వేలమంది హెల్పర్లకు ఇతర ఆశావర్కర్లకు గ్రాడ్ డ్యూటీ ఏర్పాటు చేసి అమలుపరుస్తున్నామన్నారు. వెయ్యి మంది మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు విశ్వకర్మ పథకం ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక రుణాన్ని అందించడం జరుగుతుందని ఎమ్మెల్సీ కోటాలో ఎస్సీ మహిళా కావలి గ్రీష్మ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. స్త్రీలకు ప్రాధాన్యమిస్తూ మహిళల స్వావలంబనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని మహిళలకు ప్రభుత్వం ఇచ్చే పథకాలను రాయితీలను వినియోగపరచుకొని వారి కాళ్ళ మీద వారు నిలబడి ఆర్థికంగా పైకి ఎదగాలని ఆకాంక్షించారు.

## భారతి సేవ సమితి నిర్వహిస్తున్న వాల్మీకి విజ్ఞానకేంద్రం.



**అక్షర విజేత జీలుగుమిల్లి**

గిరిజనులలో విద్యా చైతన్యంతో పాటు.. నైతిక విలువలను, దేశభక్తిని ప్రబోధిస్తూ స్వచ్ఛందంగా భారతీ సేవా సమితి నిర్వహిస్తున్న వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల కృషి ప్రశంసనీయమైనదని కాళీపట్నపు ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీ ఎస్ వి సుబ్బారావు అన్నారు. నేడు వంకావారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలకు కాళీపట్నపు ఫౌండేషన్, ఏలూరు వారు సుమారు ఆరు లక్షలు ఖరీదు చేసే" సోలార్ సిస్టం ఏర్పాటు చేసి పాఠశాలకు నేడు అందచేసారు. ఈ సందర్భంగా సుబ్బారావు సోలార్ సిస్టమును. ప్రారంభించినారు. సౌర శక్తి వలన విద్యుత్ని ఆదా చేయడమే కాకుండా కరెంటు ఖర్చు పాఠశాలకు తగ్గుతుందని అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా సూర్యకాంతిని సోలార్ శక్తి ద్వారా విద్యుత్ గా సద్వినియోగం చేసుకోవచ్చని సోలార్ సిస్టం కాంట్రాక్టర్ శ్రీ సతీష్ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో.. వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్, భారతీయ సేవా సమితి సభ్యులు గారపాటి రాంబాబు, కొండపల్లి దుర్గాప్రసాద్, పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు %ఁ% విద్యార్థులు పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.

# విద్యతో పేదరిగాన్ని నిర్మూలించాలి!ఎమ్మెల్యే మద్దిపాటి

**.గోపాలపురం అక్షర విజేత,**



పేదల జీవితాల్లోవిద్య మాత్రమే వెలుగులు నింపగలుగుతుంది. అని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మంగళవారం అమరావతి అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థాయికి తీసుకురాగలుగుతుంది. అట్టడుగు స్థాయిలో ఉన్న వర్గాల వారికి విద్య ద్వారానే సమాజంలో హోదా, గౌరవం వస్తుంది. కాబట్టి సమ సమాజానికి స్థాపనకు, వివక్ష లేని సమాజానికి విద్యే మూల కారకం. నేడు సామాన్య కుటుంబాలకు విద్య ఆర్థిక భారం అయిపోయింది. గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల జీవో 117 ఫలితం బోధన సిబ్బందికి బోధనేతర కార్యక్రమాలపై ఎక్కువ పని ఒత్తిడి కల్పించడం వల్ల విద్యా ప్రమాణాలు భారీగా పడిపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోయిన సామాన్యుల సైతం ఆర్థిక భారమైనప్పటికీ ప్రైవేటు స్కూల్ పై మొగ్గ చూపారు.విద్యా వ్యవస్థలో ప్రతి మార్పు కొన్ని లక్షల మంది జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. రేపటి సమాజాన్ని నిర్ణయిస్తుంది.ఆ దిశగా నారా లోకేష్ విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టిన విద్యార్థుల తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయ సంఘాలతోనూ ఎమ్మెల్సీలతో ఎమ్మెల్యేలతోనూ చర్చలు జరిపి కార్యాచరణ రూపొందించారు. విద్యా ప్రక్షాళనకు శుభ పరిణామం.ఆర్థిక వెనుకబాటుతనం కారణంగా అట్టడుగు వర్గాల బిడ్డలు ప్రభుత్వ స్కూల్స్ పైనే ఆధారపడి ఉన్నారు. విద్యావ్యవస్థలో మార్పు అట్టడుగు వర్గాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జీవితాల్లో గొప్ప వెలుగులు వస్తాయన్నారు.

?డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం అందిస్తున్న సమతుల్య ఆహారం వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు.నారా లోకేష్ విద్యార్థుల సామాజిక ఆర్థిక పరిస్తితులపై లోతైన అవగాహన కల్పించారు.

స్కూల్ కి వెళ్ళే విద్యార్థుల నడుముపై మోయలేని పుస్తకాల భారం మెదడుపై తట్టుకోలేని ఒత్తిడి, స్వస్తి పలకాలని, ఆటపాట, క్రీడలు కళలతో పాటు సృజనాత్మకతో కూడిన విద్య ఈ సమాజంలోని అనేక రుగ్మతలను రూపుమాపగలుగుతుంది.

గోపాలపురం నియోజకవర్గంలో మాది వ్యవసాయ ఆధారిత సాధారణ నియోజకవర్గంలో యువతి, యువకులు అనేకమంది చదువుకుని ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ని ప్రోత్సహించడం, ఉజ్వల భవిష్యత్తును అందిస్తామన్నారు.

నారా లోకేష్ ఎక్కడైతే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధికంగా ఉంటారో,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

విద్యా విధానం ప్రక్షాళన, నిరంతర పర్యవేక్షణ, ప్రభుత్వ పాఠశాలకే కాకుండా ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో కూడా పకడ్బందీగా అమలుపరిచి విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, సృజనాత్మకతను, మానసిక పరిపక్వతను పెంచి బాధ్యతాయుతమైన పౌరులను ఈ దేశానికి అందించడం కోసం లోకేష్ చేస్తున్న ఈ యజ్ఞానికి సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు..

## న్యాయం గెలిచింది : శేషం సుదర్శన్

**అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో :**



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు సంచలనం తీర్పుపై జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం.సుదర్శన్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శేషం.సుదర్శన్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీ రావు అగ్రకులానికి చెందిన తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో 2018 సెప్టెంబర్ 14న సుఫారీ గ్యాంగ్ తో ప్రణయ్ ను అతి దారుణంగా హత్య చేయించిన విషయమై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక పోలీస్ యంత్రాంగం విచారణ చేపట్టి 8 మంది నిందితులుగా పేర్కొంటూ 2019లో చార్జిషీట్ దాఖలు చేసిన తీరు పట్ల పోలీసులు కృషి ఎంతో ఉందని తెలిపారు.సుమారు ఐదేళ్లు పైగా కోర్టులో విచారణ సాగగా ఇటీవల వాదనలో ముగించిన వెంటనే నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు తుది తీర్పును వెలువరించిందని తెలిపారు. ఈ కేసులో ఎ2 గా ఉన్న నిందితుడు సుభాష్ కుమార్ శర్మకు ఉరిశిక్ష విధించి మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పును వెల్లడించిన ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు న్యాయస్థానాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసిన శేషం.సుదర్శన్. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు వారి నుంచి 41ఎ నోటీస్ తీసుకున్నంత మాత్రాన గౌరవ న్యాయస్థానం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్న హెచ్ఎంను తక్షణమే సస్పెండ్ చేయాలి - ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.



**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**

బుట్టాయిగూడెం మండలం రాజానగరం గిరిజన బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హసావత్ వెంకమ్మను వెంటనే విధుల నుండి తొలగించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మ అదనపు పనిభారం మోపి తోటి ఉపాధ్యాయులను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారని , కులం పేరుతో ద్వేషిస్తున్నారని తెలిపారు. గత కొద్ది రోజుల నుండి గిరిజన సంఘాలు మరియు ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఉపాధ్యాయురాలుపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని రామకృష్ణ ధ్వజమెత్తారు. గతంలో కూడా ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తే రానున్న రోజుల్లో ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆందోళనలో పాల్గొన్న గిరిజన జ్యోతి రాష్ట్ర అధ్యక్షులు కూరం సత్యనారాయణ మాట్లాడుతూ రాజానగరం బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రవర్తన అంతుబట్టడం లేదని, సాటి ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేయడం మంచిది కాదని అన్నారు. ఒక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కలిసిమెలిసి ఒకే కుటుంబంలా ఉండాలని అన్నారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు ఉపాధ్యాయులు మధ్య జరిగినప్పుడు ఆ ప్రభావం విద్యార్థుల మీద పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాలపై ఈ సంఘటన ప్రభావం ఉంటుందని సత్యన్నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన వినతి పత్రాన్ని ఐటిడిఏ పిఓకు అందించడానికి రాగా, పిఓ వినతి పత్రాన్ని తిరస్కరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పోలోజు నాగేశ్వరరావు, అనూష , నాగమణి మరియు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అక్షరవిజేత,భీమవరం:**



అంగన్వాడి ఆశ వర్కర్లకు గ్రాడ్యుటీ అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు దక్కు తుందని టిడిపి అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయ ణమ్మ ప్రకటనలో తెలిపా రు.రాష్ట్రంలోని సుమారు 1.5 లక్షల మంది అంగన్వాడిల మనోభావాలను పరిగణలోకి తీసుకొని గ్రాడ్యుటి అమలు చేసి 62 సంవత్సరాల వయోపరిమితిని పెంచడం హర్షనీయమన్నారు.గత వైసిపి పాలనలో అంగన్వాడీలు 43 రోజులు రోడ్ల మీద నిరాహారదీక్షలు చేసిన జగన్ నుండి ఎటువంటి స్పందన హామీ లేకపోగా వారి అందరిపై ఎస్మా ప్రయోగించడం దారుణమన్నారు.జగన్ తన ఎన్నికల హామీలలో తెలంగాణతో పాటు మీకు కూడా జీతాలు ఇస్తానని నమ్మించి తన ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా జీతాలు పెంచకుండా వారిని మోసం చేశారన్నారు.గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలకు రెండుసార్లు జీతాలు పెంచారని రాష్ట్రవ్యాప్తంగా18800 అంగన్వాడి భవనాలు కట్టించి అన్ని సౌకర్యాలు కల్పించి పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు.కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అంగన్వాడిలాను రోడ్డుకిడ్చడం తగదన్నారు.ఏ ప్రభుత్వ హయాంలో అంగనవాడీలకు న్యాయం జరిగిందో ఆలోచించుకోవాలని తమకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి ఎన్డీఏ కుటమీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# మధుర గళం మూగ బోయింది

**అన్నమయ్య కీర్తనలతో భక్తులను శ్రోతులను అలరించిన గరిమెళ్లకు సంతాపం...**



**అక్షరవిజేత,భీమవరం :**

అభినవ అన్నమయ్యగా కీర్తినందుకున్న టీటీడీ ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ ఇక లేరని, అన్నమయ్య కీర్తనలతో భక్తులను శ్రోతులను అలరించిన మధుర గళం మూగ బోయిందని పలువురు వక్తలు అన్నారు. భీమవరం వెంకట్రామ ధియేటర్ కన్వరెన్స్ హాల్లో పట్టణ కళా సంస్థ, సంగీత సంస్థల ఆధ్వర్యంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సంతాప సభ నిర్వహించారు. కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, త్యాగరాజ భక్త సభ సభ్యులు చెరుకువాడ రంగసాయి, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ కె చాన్ భాషా మాట్లాడుతూ ఆయన 6 వేలకు పైగా కచేరీలు చేశారని, 'వినరో భాగ్యము విష్ణుకథ', 'పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు', 'జగడపు చనువుల జాజర', 'తిరువీధుల మెరసీ ఓ దేవదేవుడు' వంటి కీర్తనలు ఆయనకు ఎంతో గుర్తింపు తెచ్చాయన్నారు. సంప్రదాయ కర్ణాటక సంగీతంతో పాటు లలిత సంగీతం, జానపద సంగీతంలోనూ ఆయన సుప్రసిద్ధులని, 16న భీమవరం త్యాగరాజ భవనం లో సంతాప సభ నిర్వహిస్తు న్నామని అన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడు కుందాం .. హెడ్ పోస్ట్ ఆఫీసర్ రాజు



**అక్షరవిజేత,భీమవరం :**

ప్లాస్టిక్ ను నిషేధించి పర్యా వరణాన్ని కాపాడుకుం దామని భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీసర్ ఏ రాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరం పురపా లక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం పోస్టల్ శాఖ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పిస్తున్నామని, గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంపై ఉద్యమించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, వాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోస్టల్ సత్యనారాయణ, లెనిన్ బాబు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.




# సోమేశ్వర ఆలయంలో నిత్య అన్నదానంనకు 2 లక్షల పైగా కానుక



**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం గునుపూడి లో వేంచేసియున్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం నందు ప్రతి రోజు దూరప్రాంత భక్తుల కోసం మధ్యాహ్నం నిర్వహిస్తున్న మహా ప్రసాద వితరణ కోసం దేవాలయంలోని నిత్య అన్నదానం ట్రస్టు నకు స్థానిక భక్తులు అచ్చం గణపతి కృష్ణ మూర్తి మరియు వీరి కుమార్లు అచ్చం వెంకటేశ్వరరావు చే శాశ్వత నిత్యఅన్నదానం పథ కంనిమిత్తంరూ.2,00,115/-లు కానుకగా అందజేశారు. వారికీ దేవాలయం కార్యనిర్వహణా ధికారి డి రామకృష్ణం రాజు మంత్రోచ్చరణలతో శ్రీ స్వామి వారి దర్శనం చేయించీ ప్రసా దం జ్ఞాపిక అందజేశారు.

# బ్యాంకులో డబ్బులకై గిరిజనుల పాట్లు

## వృద్ధులను డోలీతో మోసుకెళ్తున్న వైనం...

## లిఅధికారులకు,పాలకులకు కానరాని దృశ్యం...!

**అక్షర విజేత అనంతగిరి:**

అల్లూరి సీతారామరాజు జిల్లా,రొంపిల్లి పంచాయితీ కొండ శిఖర గ్రామమైన బూరిగ, చినుకోనిలతోపాటు ఎన్ ఆర్ పురం పంచాయితీ పరిధిలో చిముడు వలస,బొంగిజ, రాయపాడు,డేంజర్ పెద్దవలస,గిరిజన గ్రామాలుకు చెందిన వెయ్యి మంది జనాభా కలిగి ఉన్నారు.అక్కడ గిరిజనులు నిత్యం బ్యాంకు,సంతలకు,వైద్య సౌకర్యాల కోసం బూరుగు నుండి ఓనిజ మీదుగా విజయనగరం జిల్లా మెంటాడ మండల,కేంద్రంలో ఉన్న బ్యాంకులకు సంతల పని మీద వెళుతూ ఉంటారు.బూరిగ మల్లమ్మ(70) సోముల జోగయ్య(72)వీరు ఎనిమిది కిలోమీటర్లు నడవలేని పరిస్థితిలో డోలీ సహాయంతో నాలుగు కిలోమీటర్లు ఓనిజ వరకు అతికష్టం మీద తీసుకోని వెళ్లడం జరిగింది. అక్కడి నుండి ఆటోలో వెంట బ్యాంకు తీసుకువెళ్లారు.

గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3కోట్లతో 2024 జూలై నెలలో వనిజ నుండి బూరుగా చిన్న కోనల వరకు రోడ్డుకు నిధులు మంజూరు చేశారు.కానీ ఫారెస్ట్ అధికారులు అనుమతులు లేకపోవడంతో రోడ్డు మధ్యలోనిలిచిపోయింది.కలెక్టర్,పిఓ స్పందించి రోడ్డు నిధులు మంజూరు చేశారు కానీ(డిఎల్సి) డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ కమిటీ మీటింగ్ లో ఫారెస్ట్ అనుమతులు ఇవ్వడానికి ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రోడ్డు పనులు మార్గమధ్యలో నిలిచిపోయాయి.

నిరంతరం వైద్య సేవలు కోసం గజపతినగరం హాస్పిటల్ కి వెళుతూ ఉంటామని,పంచాయతీ కేంద్రానికి



వెళ్లాలంటే ఈ విధంగా డోలీ కట్టుకొని ముసలోళ్ళందరూ తీసుకొని వెళ్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మా రోడ్డుకు ఫారెస్ట్ అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని సోముల అప్పలరాజు,బూరుగ పెంటయ్య ప్రభుత్వాన్ని,అధికారులను డిమాండ్ చేసారు.

# అధికారంలో ఉండి విద్యార్థులకు రూ.6,500 కోట్లు ఎగ్గొట్టిన జగన్

**అక్షర విజేత చిలకలూరిపేట**

– నాడు-నేడు పథకంపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల జీవితాలతో ఆటలాడిన అవినీతి పరుల్ని కఠినంగా శిక్షించాలని మంత్రి లోకేశ్ ను కోరుతున్నా : ప్రత్తిపాటి.

– 12 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యేలా చేయడమే జగన్ విద్యారంగంలో సాధించిన ప్రగతి : పుల్లారావు.

– పీ ఆర్సీ అడిగిన ఉపాధ్యాయులపై కక్షసాధింపులకు పాల్పడి మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన ఘనత జగన్ ది : పుల్లారావు.

– రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర విద్యారంగంలో నూతన సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం చుట్టారు : పుల్లారావు

విద్యార్జనతో ఎందరో సామాన్యులు, అసామాన్యులుగా ఎదిగారని.. ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఏ.పీ.జే. అబ్దుల్ కలామ్, నీలం సంజీవరెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులే అందుకు నిదర్శమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర విద్యారంగం-ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో ఎవరూ చేయని నూతన సంస్కరణల అమలుకు లోకేశ్ శ్రీకారం చుట్టారు.. జగన్ హయాంలో 12 లక్షల విద్యార్థులు విద్యకు దూరమయ్యారు.

" ప్రముఖ తత్వవేత్త అరిస్టాటిల్ ఒక సందర్భంలో సమాజంలోని సభ్యుడిగా అన్ని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా తన లక్ష్యాలను నెరవేర్చుకునే ఏకైక ప్రక్రియ విద్య అని అభిప్రాయడ్డారు. అటువంటి కీలకమైన విద్యాశాఖను యువనేత, డైనమిక్ లీడర్ నారాలోకేశ్ నిర్వహిస్తుండటం శుభపరిణామం. గత రెండు దశాబ్దాల్లో ఎవరూ చేయని విధంగా విద్యారంగంలో నూతన సంస్కరణల అమలుకు లోకేశ్ శ్రీకారం చుట్టారు. అంతా బాగుందని నమ్మించే ప్రయత్నం చేయకుండా, గత ప్రభుత్వ లోపాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతూ లోకేశ్ ముందు కెళుతున్నారు. జగన్మోహన్ రెడ్డి హాయాంలో 12 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అయ్యారని తెలిశాక ఆశ్చర్యపోయాము. అంతటి దరిద్రపు పాలన గత ముఖ్యమంత్రి

## ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు : మాజీమంత్రి ప్రత్తిపాటి



చేయబట్టే 12 లక్షల విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. 587 పాఠశాలలు మూతపడేలా, 1365 ఎయిడెడ్ విద్యాసంస్థలకు తాళాలుపడేలా గతప్రభుత్వం వ్యవహరించిందన్నారు. టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టడం, వారితోనే మరుగుదొడ్లు శుభ్రం చేయించడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడటం ద్వారా జగన్ వారిపై కక్షసాధింపులకు పాల్పడ్డాడు. పీఆర్సీ అడిగారని లాఠీఛార్జ్ చేయించాడు.

నెలలో 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనం.ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ అమల్లో మార్పులకు శ్రీకారం చుట్టి, ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు చేయడం లోకేశ్ చిత్తశుద్ధికి నిదర్శనం. గత ముఖ్యమంత్రిలా మాట ఇచ్చి తప్పకుండా, ఈ ప్రభుత్వం ఈ నెలలోనే 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహించనుండటం లోకేశ్ పనితీరుకు నిదర్శనం. జగన్ తీసుకొచ్చిన చీకటి జీవో 117 రద్దు చేసి దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. గత ప్రభుత్వం బకాయిపెట్టిన 788కోట్లను ఈ ప్రభుత్వం విద్యార్థులకు అందించింది. అమ్మఒడి పేరుతో జగన్ తల్లుల్ని వంచించి, చదివే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తానని నమ్మబలికి చివరకు విద్యార్థుల సంఖ్యలో, చెల్లింపుల్లో కోతలు పెట్టాడు. జగన్ లా కాకుండా తల్లికి వందనం మే నెల నుంచి కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలుచేయనుంది.

విద్యార్థులకు 6,500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర బకాయిలు ఎగ్గొట్టిన జగన్, ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు.

పాఠశాలల భవనాలకు రంగులు వేసి వేలకోట్లు దిగమింగిన వైసీపీ ప్రభుత్వం, విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కూడా కల్పించలేదు. జీవో 77 తో పీజీ విద్యార్థులకు ఫీజీ రీయింబర్స్ మెంట్ రద్దుచేసిన ఘనత కూడా జగన్ దే. 6,500 కోట్లకు పైగా విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెట్టిన జగన్ సిగ్గులేకుండా ధర్నాలకు పిలుపునిస్తున్నారు. విద్యార్థుల కిట్లు, చిక్కీలు, కోడిగుడ్ల సరఫరాలో కూడా అవినీతికి పాల్పడిన ఘన చరిత్ర జగన్ ది. గత ప్రభుత్వంలో కంటే 30శాతం తక్కువ కు టెండర్లు రావడం ఈ ప్రభుత్వంలో జరిగింది. ఇవన్నీ గమనించాక నాడు-నేడు పథకంపై సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మంత్రి లోకేశ్ ను కోరుతున్నాను.

ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అమలుకోసం విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి విద్యార్థుల జీవితాలు బాగుపడనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని, ఆశల్ని నిజం చేసేలా లోకేశ్ విద్యాశాఖ ను సమర్థవంతంగా నిర్వహిస్తుండటం ప్రజలకు గర్వకారణం." అని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# దళిత క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ ఎర్పాటు చేయలి

**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం పట్టణంలోని 39 వ వార్డులో నివాసం ఉంటున్న దళితులు, దళిత క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ ఏర్పాటు చేయలని మంగళవారం ఉదయం భీమవరం తహ శిల్దార్ కార్యలయంలో దళిత ఐక్య వేదిక భీమవరం శాఖ ఆధ్వర్యంలో తహశిల్దార్ రాంబాబుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సంద ర్భంగా దళితఐక్యవేదిక రాష్ట అధ్యక్షుడు గంటా సుందర కుమార్ మాట్లాడుతు భీమ వరం పట్టణంలో వెలాది మంది



ధలితులు,దళిత క్రైస్తవులు నివసించుచున్నారని వారికి బరియల్ గ్రౌండ్ లేక ఇబ్బం దులు పడుతున్నారని మనిషి చనిపోతే పాతిపెట్టడానికి స్థలం ఇబ్బందులు పడుతు న్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి దళితులు మరియు దళిత క్రైస్తవులకు రెండు ఎకరాలస్థలం కేటాయించాల ని ఆయన కోరారు. తహ శిల్దార్ రాంబాబు మాట్లాడుతు ఉన్నత అధికారులు దృష్టికి తిసుకెళ్ళి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పరువు విజయ్ కుమార్ అంబటి ఆనంద్ కుమార్ టి జాన్ కెనడి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంకు మార్చి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు రాక

## సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాల పరిశీలన





**అక్షరవిజేత,తణుకు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్నారు. ఈ మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లొగన్ తో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శనకు ప్రాథమికంగా స్థలాల పరిశీలన చేయడం జరిగింది. బుధవారం ఆయా ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యాలయం సెక్యూరిటీ వింగ్ పరిశీలన చేసిన అనంతరం ఖరారు చేయడం జరుగుతుంది. పాలిటెక్నిక్ కళాశాలలోని ఆడిటోరియం నందు సుమారు 300 మంది పార్టీ ప్రతినిధులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. జడ్పీ స్కూల్ నందు సభా ప్రాంగణంలో సుమారు మూడు వేల మందితో ఏర్పాటు చేయనున్న పబ్లిక్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశమై ప్రసంగించనున్నారు. అదే ప్రాంగణంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్ ను సందర్శించనున్నారు. స్థల పరిశీలన అనంతరం






తణుకు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.బారి కేడింగ్ కు ఏర్పాటుకు అవసర మైన ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని, హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భోజన ఏర్పాట్లను డీఎస్ఓ, డి.ఎం లు పర్యవేక్షించాలన్నారు.ఎండ తీవ్రత హెచ్చుగా ఉంటున్నందున సభా ప్రాంగణంలో త్రాగునీరు, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, పి.వరలక్ష్మి, స్థానిక నాయకులు టి.మారుతీ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.





## బీద రవిచంద్రకు యనమల శుభాభినందనలు



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ యువనాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందని,వారి రాజకీయ ఎదుగుదలకు మార్గనిర్దేశం చేస్తుందని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.ఇదే సందర్భంలో బలహీనవర్గాల ప్రాధాన్యత ఇస్తుందని ఇందుకు మండలి అభ్యర్థుల ఎంపికే నిదర్శనమని ఆయన అన్నారు. శాసన మండలికి ఎంపికయిన బీద రవిచంద్ర పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా రవిచంద్ర ను అభినందించిన యనమల పార్టీ ఆదేశాలు నిర్ణయాలకు కట్టబడి ఉంటే సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందని యువనాయకత్వం దీనిని గుర్తించుకుని పార్టీకి వీరు విధేయులుగా ఉండాలన్నా రు.

## వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై భీమవరం టూ టౌన్ స్టేషన్లో ఫిర్యాదు





**అక్షరవిజేత,భీమవరం:**

వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ దువ్వా డ శ్రీనివాస్ అనే వైసిపి నాయ కుడు మా జనసేన పార్టీ అధినే తమరియుఏపీడిప్యూట్ సిఎం అయిన పవన్ కళ్యాణ్ పై అనుచిత వాక్యలు చేసినందుకు గాను భీమవరం జనసై నికులు మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు కునా శ్రీనివాసరావు (గ్యాస్ శ్రీను) ఆధ్వర్యంలో భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఒకటి కాదు రెండు కాదు అనేక సందర్భలాలో పవన్ కళ్యాణ్ చెత్తనా కొడక అని, పెయిడ్ ఆర్టిస్ట్ అని, ఫ్యాకేజ్ స్టార్ అని, క్యారక్టర్ లేని వాడు అని, చెప్పు తీసి కొడతానని ఒక బాధ్యతయుత పదవిలో ఉండి వ్యక్తి పై అవ మానకరమైన,అనుచిత వ్యాఖ్యలతో ఇబ్బంది పెడుతూ అవమానించారు.డిప్యూటీ సి.ఎం. కూటమి ప్రభుత్వం దగ్గర, చంద్రబాబు దగ్గర నెలకు 50 కోట్ల రూపాయలు తీసుకు న్నారని నిరాధారమైన అను చిత వ్యాఖ్యలు చేసారు. అది నిరూపించాలని దానికి సం బంధించిన సాక్ష్యాలు బహ రిగతం చేయాలని లేని యెడల చట్టరీత్య శిక్షలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. అలాగే జనసేన సైనికులను సైకోలమని పార్టీ కార్యకర్తల ను, వీర మహిళలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి, దేశ భద్రత లను భంగం కలిగించే విధము గా మాట్లాడిన వ్యక్తి పై తగు చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు

# ప్రజలకు సేవలు అందించని ఉద్యోగులు ఎందుకు

### - కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్

**అక్షరవిజేత, కొయ్యూరు :**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కేంద్రంలో సర్వసభ సమావేశాలు అధ్యక్షతన నిర్వహించిన బడుగు రమేష్ బాబు గిరిజనులకు సేవలు అందించని ఉద్యోగుల అవసరం లేదని ఎంపీపీ బడుగు రమేష్ బాబు విమర్శించారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశం ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి రాని వైద్యాధికారులు ఫారెస్ట్ అధికారులపై ఆయన మండిపడ్డారు మధ్యాహ్నం 12 గంటలకు మొదలుపెట్టిన సర్వసభ్య సమావేశంలో ముందుగా ఐసిడిఎస్ ఉపాధి హామీ విద్యశాఖ మరియు అగ్రికల్చర్ పశు వైద్య శాఖ అధికారులు తమ తమ సమస్యలను చెప్పగా సర్వసభ్య సమావేశానికి డు మ్మా కొట్టిన ఫారెస్ట్ అధికారులు వైద్యాధికారులను ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా ఎంపీడీవోను ఎంపీపీ ఆదేశించారు స్వాతంత్రం రాక ముందు నుంచి మారుమూల గ్రామంలో బ్రతుకున్న గిరిజనులకు రహదారి సౌకర్యం లేకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుపడటంతో వారిని దుయ్యబట్టారు ఎన్ఆర్జిఎస్ ఏపీవో విధులకు రానందున ఆయనపై మండిపడగా అనంతరం ఆయన వచ్చిన తర్వాత కొంతమంది అధికారులు నాయకులు చెప్పినట్లుగా చేస్తున్నారని అలాగే జరిగితే ఇక ముందు ఇబ్బంది పడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు అటవీ ప్రాంతంలో యూచిడిపాలెం పరిధిలో ఉన్న 12 కిలోమీటర్ల రోడ్డు పలకజీడి వరకు నిర్మించగా మధ్యలో ఉన్న కలవట్లను ఫారెస్ట్ అధికారులు ఎందుకు గిరిజన ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నారో సంజయ్ చెప్పవలసిన పరిస్థితి ఏర్పడిందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు పేర్కొన్నారు.

## సమగ్ర శిక్ష ద్వారా ఫిజియోథెరపీ సేవా లు




**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం జరిగినది. ఫిజియోథెరపీ డాక్టర్ సోమేశ్వరరావు 14మంది చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారులచేత చేయించారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చున్నారు. ఇంటి వద్ద చేయు వ్యాయామాలు, పౌష్టికాహారాలు పై చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలి వారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు రాంబాబు ,శ్రీనివాస్ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుప్పంలో జాబ్ మేళా విజయవంతం



**అక్షర విజేత కుప్పం**

చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలోని కడా కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా ను ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంలు ప్రారంభించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ జాబ్ మేళాలో వివిధ రకాల కంపెనీల్లో సుమారు 700 మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్తు ఛార్జిలను వెంటనే తగ్గించాలి



**అక్షర విజేత అనంతగిరి:**

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భీంపోలు గ్రామ సచివాలయంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు జేష్ట వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూప్ చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా భీంపోలు సచివాలయంలో నిరసన చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూకురు లక్ష్మణరావు,సింహాచలం తదితరులు పాల్గొన్నారు.